ChimataMusic.com

# మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ..

**చిత్రం: సీతాకోకచిలుక (1981)**

**పాడినవారు: S P బాలు, వాణీ జయరాం**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఆమె: ఆ ఆ..

తందానాన తందాన నానన తందాన నానన తందాన నానన

ఆహాహా ఆ అ ఆ.. ఆహాహా ఆ అ ఆ..

తందానానన.. తందానానన..

ఆహాహా ఆ అ ఆ.. ఆహాహా ఆ అ ఆ..

తందానానన.. తందానానన..

మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ..

మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ..

అందమైన రంగవల్లులై.. ఎండలన్ని పూలజల్లులై..

ముద్దుకే పొద్దుపొడిచి!!

మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ!!

## చరణం 1:

**అతడు**: ఓ ఒ ఓ.. చుక్కా నవ్వవే.. వేగుల చుక్కా నవ్వవే..

కంటి కోలాటాల.. జంట పేరంటాల!!

**ఆమె**: ఓ ఒ ఓ.. చుక్కా నవ్వవే.. నావకు చుక్కా నవ్వవే..

పొందు ఆరాటాలా.. పొంగు పోరాటాలా??

**అతడు**: మొగ్గ తుంచుకుంటే మొగమాటాలా??

**ఆమె**: బుగ్గ దాచుకుంటే బులపాటాలా..

**అతడు**: దప్పికంటె తీర్చడానికిన్ని తంటాలా??

మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ..

మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ!!

## చరణం 2:

**అతడు**: ఓ ఒ ఓ.. రామచిలకా.. చిక్కని ప్రేమ మొలక..

గూడు ఏమందమ్మ?? ఈడు ఏమందమ్మ??

**ఆమె**: ఈడుకున్న గూడు, నువ్వే గోరింకా..

తోడుకుండిపోవే కంటినీరింకా..

**అతడు**: పువ్వునుంచి నవ్వును తుంచలేరులే ఇంక!!

**మిన్నేటి సూరీడు.. లలలల..**

**మిన్నేటి సూరీడు.. లలలల లల లలలల..**

**మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ..**

అందమైన రంగవల్లులై.. ఎండలన్ని పూలజల్లులై..

ముద్దుకే పొద్దుపొడిచి!!

మిన్నేటి సూరీడు వచ్చేనమ్మ, పల్లె కోనేటి తామర్లు విచ్చేనమ్మ!!